


Certified Mutual Fund Distributor & Financial Consultant

RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:

- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation



RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 16 శనివారం సంపుటి : 28 సంచిక : 272


## మల్లన్న సేవలో మాజీ ఎమ్మెల్యే అన్నా దంపతులు



(అగ్ని ప్రతినిధి,(శ్రీశైలం) కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు,దుర్గా కుమారి దంపతులు శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించారు. శ్రీశైల మల్లికార్జున స్వామి-భ్రమరాంబికా దేవి లను దర్శించుకొని, ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపం వెలిగించారు.వీరితో పాటు తిరుపతి రెడ్డి దంపతులు,అన్నపూర్ణ సత్రం కోశాధికారి బాబు,సుబ్బారాయుడు, రామభద్రుడు తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## 17 న తిరుమల వెళ్తున్న ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 15): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఈనెల 17 న కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వెళ్ళనున్నారు. 17 వ తేదీ ఎమ్మెల్యే కందుల పుట్టిన రోజు కావడంతో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి సన్నిధిలో ఉంటారు. పుట్టినరోజ వేడుకలు చేసుకోవడం లేదు కావున ఈ విషయం అభిమానులకు, కార్యకర్తలు , నాయకులు గమనించాలని, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు హరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాడు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా కిటకిటలాడిన శివాలయాలు





### - ప్రత్యేక అలంకరణ లో దర్శనమిచ్చిన మార్కండేశ్వరుడు

అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 15): కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాల వద్ద దర్శనం కోసం బారులు తీరారు. మార్కాపురం పట్టణం లోని జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి, గంగా పార్వతీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి, పార్వతి సమేత ఉమామహేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు ఆయా ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. మార్కండేశ్వర స్వామి పౌర్ణమి సందర్భంగా విశేష అలంకరణ లో దర్శనమిచ్చారు. అర్చకులు ఆంజనేయ శర్మ, తేజ శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవ రెడ్డి కార్యక్రమాలు పర్యవేక్షించారు.

## ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జీవీ రెడ్డి



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం బొడుచర్ల గ్రామానికి చెందిన రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి జీవి రెడ్డి,శుక్రవారం ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ సర్వీస్ ప్రొవైడర్ కేబుల్ నెట్ వర్క్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు ఏపీఎస్ఎఫ్ఎల్ ను చేరువ చేస్తాం అనిఅన్నారు.రెండేళ్లలో 50 లక్షల కేబుల్ కనెక్షన్లకు పెంచుతాం అని హామీ ఇచ్చారు.బాధ్యతలు స్వీకరించిన జీవి రెడ్డి ని పలువురు పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు అభినందించారు.

## శివయ్య భక్తులకు టీడీపీ నాయకుల అన్నదానం



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 15): పట్టణం లోని శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి భక్తులకు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అభిమానులు, 13 వ, 7 వ వార్డు టీడీపీ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 13 వ, 7 వ వార్డు టీడీపీ నాయకులు వేముల పాటి చంటి, బిల్లా రమేష్,వేములపాటి చెన్నయ్య, సురేష్, ముద్దర్ల శ్రీను, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్




అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్15): స్థానిక అరుణోదయ స్కూల్ లో కరాటే మాస్టర్ భూతరాజు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. సుమారు 30 మంది స్టూడెంట్స్ టెస్ట్ లో పాల్గొన్నారు. టెస్ట్ పాస్ అయిన విద్యార్డులకు బెల్ట్ సర్టిఫికెట్ పాఠశాల కరస్పాండెంట్ చంద్ర శేఖర్ చేతుల మీదుగా బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్డులకు సర్టిఫికెట్స్ అందజేశారు.గెలుపొందిన విద్యార్థులను కరాటే మాస్టర్ శ్రీనివాస్ ను స్కూల్ యాజమాన్యం తదితరులు అభినందించారు.

## చేయి చేయి కలుపుదాం బంగారు బాల్యాన్ని అందిద్దాం



అగ్నిన్యూస్,తర్లుపాడు(నవంబర్15): చేయి చేయి కలుపుదాం బంగారు బాల్యాన్ని అందిద్దామని బంగారు బాల్యం బాలోత్సవాల ప్రారంభం ప్రారంభం సందర్భంగా మార్కాపురం ప్రాజెక్ట్ సీడీపిఓ బి సుశీలా దేవి తెలిపారు. మండలంలోని కలుజువ్వలపాడు గ్రామం లో గల కెజిబివి పాఠశాలలో ప్రిన్సిపాల్ మారుతిదేవి అధ్యక్షతన పాఠశాలలో బంగారు బాల్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సిడిపిఓ సుశీలాదేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి గ్రామస్థాయిలో ప్రారంభం అయ్యాయని నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ 20 సంవత్సరాలు వచ్చేంత వరకు పనికి వెళ్లకుండా విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, బాలికలు బాల్యవివాహం చేసుకోకూడదు అని ఆలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. బాలల హక్కుల గురించి,విద్యాహక్కు గురించి, ఆడపిల్లలకు భద్రత రక్షణ గురించి, ఆరోగ్యం పోషకాహారం గురించి, లైంగిక వేధింపుల గురించి తెలిపారు.అంతేకాకుండా విద్యార్థులకు డిబేట్, వ్యాసరచన, డ్రాయింగ్ లపై పోటీలు నిర్వహించి గ్రామ స్థాయిలో గెలుపొందిన వారు మండల స్థాయిలో పోటీలో పాల్గొని మండల స్థాయిలో గెలుపొందిన వారు డివిజన్ స్థాయిలో పాల్గొని గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ కృష్ణ వేణి, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రజలపై మోపుతున్న విద్యుత్ ట్రూ అప్ చార్జీలను (సర్దుబాటు) రద్దు చేయాలి




అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్15):ప్రజలపై మోపుతున్న విద్యుత్ ట్రూ అప్ చార్జీలను (సర్దుబాటు) రద్దు చేయాలని సిపిఎం ప్రజా పోరు ధర్నా గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం నందు జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు టి ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రజలపై అదనంగా మోపుతున్న విద్యుత్ ట్రూ అప్ చార్జీలను తగ్గించాలని, నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని, వెలుగొండ ప్రాజెక్టుకు సరిపడే నిధులు కేటాయించాలని, ప్రాజెక్టును పూర్తి చేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, మహిళలు ,విద్యార్థులు, దళితులు ,గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికలప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత 2022, 2023 –2023, 2024 ఆర్థిక సంవత్సరం విద్యుత్ సర్దుబాటు చార్జీలు దాదాపు 20 వేల కోట్ల రూపాయలు ప్రజలపై మోపుతోందని అన్నారు. ఈ విద్యుత్ ట్రూ వాప్ చార్జీలను ప్రభుత్వమే భరాయించాలని స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని అన్నారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు డి తామస్, డి శ్రీనివాసులు, ఓబులేష్, ఎన్ వీరయ్య, పి శ్రీను ,ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్, పెద్దారవీడు (నవంబర్ 15): 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక పెద్దారవీడు శాఖ గ్రంథాలయం లో గ్రంథ పాలకుడు వై వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఇందులో ప్రత్యేకంగా తాళపత్ర గ్రంథాలను ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం నేర్చుకోవాలని విజ్ఞానాన్ని పొందాలని తెలిపారు. అనంతరం గ్రంథపాలకుడు వై వెంకటేశ్వర రెడ్డి విద్యార్థినీ విద్యార్థులతో మెంబర్ షిప్ తీసుకొని గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడాలని పెద్దలకు వంద రూపాయలు, పిల్లలకు 50 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకొని పుస్తకాలు చదువుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నలుగురు పెద్దలు, 35 మంది పిల్లలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు




**- ఎస్ఐ చౌడయ్య**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 15): మండలం లోని గురిజేపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 40 క్వార్టర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై పి చౌడయ్య తెలిపిన వివరాల మేరకు మండలంలోని గురిజేపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక వ్యక్తి నుండి 40 క్వార్టర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన అక్రమ మద్యాన్ని అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శ్రీ వేణుగోపాలస్వామి కార్తీక పౌర్ణమి కల్యాణ మహోత్సవం



అగ్నిన్యూస్,తర్లుపాడు(నవంబర్15): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారికి కార్తీక పౌర్ణమి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ధర్మకర్తలు జవ్వాజి విజయభాస్కర రావు ఆధ్వర్యంలో ఉభయ దాతలు కీ.శే గాధంశెట్టి రామసుబ్బయ్య విరి ధర్మపత్ని కీ.శే. హారెమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారులు గాధంశెట్టి సుధాకర్ వీరి సతీమణి అపర్ణ, గాధం శెట్టి శేషగిరి రావు వీరి సతీమణి సంధ్యారాణి లు ఉభయదాతలుగా కళ్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి రమణ చార్యులు, సాయి మోహన్ పండితుల వేద మంత్రోచ్చారణ తో సన్నాయి మేళాతాళల తో వైభవంగా కన్నుల పండువగా కళ్యాణం నిర్వహించారు. మూల విరాట్ శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఉభయదాతలు అల్పాహారం ఏర్పాటు చేశారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో గ్రామ మాడవీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుందురు చిన్న కాశిరెడ్డి,ఈర్ల వెంకటయ్య,కొలగట్ల కాశిరెడ్డి, కొలగట్ల కృష్ణారెడ్డి,గుణుపూడి ప్రసాద్,కొలగట్ల గంగాధర్ రెడ్డి,భవనం రామకృష్ణారెడ్డి, సురే సువర్ణ, బళ్లాని లక్ష్మి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు హక్కులు చట్టాలపై బాలికలకు అవగాహన





అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 15): బంగారు బాల్యం మిషన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక రెడ్డి మహిళా కళాశాలలో శుక్రవారం హక్కులు చట్టాలపై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ బంగారు బాల్యం మిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20 వరకు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే శుక్రవారం బాలికలకు బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, చట్టాలపై ఓరియంటేషన్ శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పద్మావతి, వెంకటరత్నం, ధనలక్ష్మి,, రజని, ఝాన్సీ, గోవిందమ్మ ,చెంచులక్ష్మి లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# బాలల హక్కులను పరిరక్షించాలి



**- యం ఈ ఓ ఆంజనేయులు**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (నవంబర్ 15): బంగారు బాల్యం 2 వ రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వై పాలెం నలందా హై స్కూల్ నందు చైర్మన్ రామ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా యం ఈ ఓ ఆంజనేయులు పాల్గొని బాలల హక్కుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యా హక్కు, నాణ్యమైన విద్య, బాలిక విద్యను ప్రోత్సహించటం, లింగ సమానత్వం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలు మొదలగు అంశాల పైన యం ఈ ఓ విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ముందుగా విద్యార్థులకు బాలల హక్కులపై డిబెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారితో పాటు ఏ ఓ చంద్ర హాస్ రెడ్డి, ఎంఆర్పీ స్టాఫ్ శ్రీకాంత్, కోటి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 15 మద్యం బాటిళ్లు స్వాదీనం




అగ్ని న్యూస్, దోర్నాల(నవంబర్ 15): దోర్నాల లోని శ్రీశైలం రోడ్డులో సంగటి హెూటల్ నిర్వహిస్తున్న భూపతి మల్లేశ్వరి వద్ద నుండి 15 మద్యం బాటిళ్లను శుక్రవారం ఉదయం స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు దోర్నాల ఎస్సై వెలగా మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూదం, కోడిపందాలు, బెల్ట్ షాపులు నిర్వహించి నట్లయితే పోలీస్ వారికి తెలియచేయాలని సూచించారు.

# 19 న పొదిలి లో జరిగే జిల్లా మహాసభలు జయప్రదం చేయండి




**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి, ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు రామంజి**

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 15): ఈనెల 19వ తేదీన పొదిలిలో జరగనున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా 20 వ మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం మహిళ డిగ్రీ కళాశాల ఆవరణలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న డిగ్రీ,ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఎన్నికలలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు పరచాలని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మార్కాపురం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలలో వేలకు వేలు ఫీజులు కట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే విద్యార్థుల ఇబ్బందులు గుర్తు పెట్టుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెల 19 వ తేదీన ప్రకాశం జిల్లా ఏఐఎస్ఎఫ్ మహాసభలు పొదిలిలో జరుగుతున్నాయని, ఈ మహాసభలకు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు రామంజి, రాష్ట్ర సమితి సభ్యులు ఆంజనేయులు మార్కాపురం నాయకులు యూసఫ్ రాజు పాల్గొన్నారు.

# డిఎఫ్ఓ గా నిషా కుమారి




అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్15): గిద్దలూరు అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ గా ఐ ఎఫ్ ఎస్ నిషా కుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ డి ఎఫ్ ఓ శ్రీకాంత్ రెడ్డి, సూపరిండెంట్ నరసయ్య, ఏపీజె ఎఫ్ ఓ ఏ యూనియన్ అధ్యక్షులు రంగారెడ్డి, ఉపాధ్యక్షులు చాంద్ బాషా లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం గిద్దలూరు అటవీ ప్రాంతంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమన్వయంతో పనిచేసి అటవీ సంరక్షణకు పాటు పడదామని నిషా కుమారి సూచించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మార్కాపురం లో 18 న జాబ్ మేళా



Monthly Job Mela

Andhra Pradesh State Skill Development Corporation
(Department of Skills Development & Training – Government of A.P)
Prakasam District.
Monthly Job Mela : 18-11-2024

Date: 18.11.2024

| S.NO | Company Name | Job Role | Qualification | Work Location | Salary | Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Sindhuja Micro Credit Pvt ltd | Branch manager, ABM, Credit officer & Trainee credit officer | Inter & Above+ own Bike with licence | Markapuram ,Kanigiri,Ongole, | Rs.14,000 - 25,000 CTC/- PM + Incentives | 20 | Male | 19 to 30 Years |
| 2 | SBI Life insurence | Bussiness Development Manager | Any Degree | Markapuram | RS.18,000- 30,000 /-CTC PM | 25 | Male/Female | 19 to 27 Years |
| 3 | Instakart Services Pvt Ltd | Wish Masters Hiring | 10th above+own Bike with licence | Markapuram | RS.18,000- 30,000 /-CTC PM | 30 | Male | 19 to 32 Years |
| 3 | Hetero Labs limited | Production, Jr Chemist, Trainee,QA & QC, maintenance | 10th,Inter,B.sc Chemistry, ITI, Diploma, M.sc Chemistry &B.Pharmacy | Hyderabad | Rs. 13,000- 18,500 CTC/- PM | 50 | Male | 19 to 29 Years |

VENUE : NAC TRAINING CENTRE ,O/o SERICULTURE BUILDING, OPP. SRI SAI BALAJI SCHOOL TARLUPADU ROAD,MARKAPUR,PRAKASAM DISTRICT. PIN :523316

Contact Number: 70139 50097

Web Site : https://naipunyam.ap.gov.in/

అగ్ని న్యూస్, ఒంగోలు (నవంబర్ 15): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,జిల్లా ఉపాధి కార్యాలయం, మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణం లోని తర్లుపాడు రోడ్డులో ఉన్న సెరికల్చర్ బిల్డింగ్ లో గల నాక్ ట్రైనింగ్ సెంటర్ నందు ఈనెల 18 వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జే.రవి తేజ యాదవ్ తెలియజేశారు. ఈ జాబ్ మేళా కార్యక్రమమునకు సింధుజ మైక్రో క్రెడిట్ లిమిటెడ్,ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్స్టా కార్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొననున్నాయి. కావున జిల్లాలోని 19 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల మధ్య గల నిరుద్యోగ యువతి యువకులు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని,ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు 14,000 నుంచి 30,000 మధ్యలో జీతం ఇవ్వనున్నట్లు తెలియజేశారు. మరిన్ని వివరములకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ షేక్ ఫిరోజ్ గాంధీ, 7013950097 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# గిద్దలూరు ను వణికిస్తోన్న ట్రాఫిక్ భూతం..!



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 15) : పట్టణం లోని రాచర్ల గేట్ సెంటర్ దగ్గర రైల్వే గేట్ వేసే సమయంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వాహనాలు అన్ని పాములపల్లి గేట్ వైపు వెళ్లడం వలన రెండు పక్కల వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతుందని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేయకపోతే వాహనచోదకుల బాధలు అన్నీ ఇన్నీ కావు. అధికారులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం రైల్వే గేట్ వద్ద పోలీసు చెక్ పోస్ట్ పెట్టాలని జనం కోరుతున్నారు.

# ఈ నెల 25 నుంచి 108 సేవలు బంద్



(అగ్ని ప్రతినిధి,తిరుపతి)రాష్ట్రంలో 108 వాహనాల సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఈ నెల 25 నుంచి సేవలు నిలిపి వేస్తామని 108 ఒప్పంద ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కుమార్, తిరుపతి ప్రెస్ క్లబ్ లో తెలిపారు. మేము పడుతున్న సమస్యల పై ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి పలుమార్లువిన్నవించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర 108 సంఘ నేతలు మహేష్, మునిరాజ, రాజేష్, సునీల్, కేశవులు,సుధాకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విశేష అలంకరణ లో చంద్రమౌళిశ్వరుడు



అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 15): పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో వెలసిన శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ఆలయ అర్చకులు మైలటూరి రంగనాధ్ శర్మ విశేషంగా అలంకరించారు. భక్తులు తెల్లవారుజామునే స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# వాగు కాదు... రహదారే..!



అగ్ని న్యూస్,గిద్దలూరు(నవంబర్ 15): పట్టణంలో చిన్న పాటి వర్షాలకు క్లబ్ రోడ్డు నుంచి పి. ఆర్ హౌస్ దగ్గర రోడ్డు వరకు వర్షపు నీరు నిలువ ఉంటుంది. డ్రైనేజీ కాలువలు ఆక్రమణలకు గురి అవడం తో వర్షపు నీరు పోవడానికి మార్గం లేక రోడ్డు పైనే నీరు నిలుస్తుంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీని వలన పాదచారులు, వాహన దారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. వాగు కాదు అది రహదారే అని స్థానికులు సెటైర్స్ వేస్తున్నారు. అదీనూ సిమెంట్ రోడ్డు అని చెపుతున్నారు.

# కొచ్చర్లకోట శివాలయానికి పోటెత్తిన భక్తులు







అగ్ని న్యూస్,దొనకొండ(నవంబర్ 15): మండలం లోని కొచ్చర్లకోట గ్రామంలో వెలసిన శ్రీ గంగా పర్వతవర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. అర్చకులు గోపి అభిషేకాలు, పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు తడికమళ్ళ కోటయ్య తదితరులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కొచ్చర్లకోట కు చెందిన తోట వెంకటరమణ,కవిత దంపతులు,చెన్నారావు లు ప్రసాదాలు ఏర్పాటు చేశారు.

## కమనీయం గా గ్రామోత్సవం

కార్తీక పౌర్ణమి సందర్భంగా కొచ్చర్లకోట లోని శ్రీ గంగా పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారు రాత్రి గ్రామోత్సవం లో పాల్గొన్నారు. ఉభయ దారులు గా తడికమళ్ళ శ్రీకాంత్ వ్యవహరించారు. అర్చక స్వాములు సాయి, గోపి, రాఘవేంద్ర లు పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు.




ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

# కార్తీక పౌర్ణమి ప్రత్యేకం కేదారేశ్వరుని దర్శనం

## - ఆలయ ప్రత్యేకత పెరుగుడు స్థూపం

## - స్వామినీ దర్శించేందుకు బారులు తీరిన భక్తులు

అగ్నిన్యూస్,తర్లుపాడు(నవంబర్15): మండలంలోని కేతగుడిపి గ్రామం లో వెలసిన శ్రీ గంగ పార్వతి సమేత కేదారేశ్వర స్వామి ఆలయం చాలా పురాతన మైన ఆలయం కావడం, కోరిన కోరికలు తిరుతాయి అనే నమ్మకం తో ఇక్కడికి జిల్లా లోని ప్రముఖ నాయకులు, వ్యాపార వేత్తలు దర్శించు కొంటూ విరాజిల్లుతున్న మహిమాన్వితమైన ఆలయం కేతగుడిపి గ్రామం లో గల కేదారేశ్వర స్వామి ఆలయం. ఆలయం ప్రత్యేకత ఆలయం ధ్వజ స్తంభం పక్కనే ఉన్న పెరుగుడు స్థూపం. 50సంవత్సరాల క్రితం 5అడుగులు ఉండే ఈ స్థూపం కాల క్రమేణా పెరుగుతూ 12 అడుగుల మేర పెరిగి ఆలయ విశిష్టతను తెలియ జేస్తుంది. గ్రామం లో శిధిలావస్థలో ఉన్న ఆలయానికి  శిరసగండ్ల వారు గ్రామ ప్రజలు సహకారంతో జీర్ణోద్దారణ చేశారు.

అందులో భాగంగా శుక్రవారం నాడు కార్తీక పౌర్ణమి సందర్భంగా తర్లుపాడు మండలం లోని అన్ని గ్రామాలతో పాటు మార్కాపురం పట్టణం,ప్రకాశంజిల్లాలోనీ ప్రజలు కేదారేశ్వరుని దర్శించుకుంటారు శుక్రవారం నాడు ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఆలయ ప్రధాన అర్చకులు రంగావఝుల రాము శర్మ, రాఘవ శర్మ లు స్వామి వారికీ రుద్రాభిషేకం,పంచామృత అభిషేకం,నిర్వహించి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. శ్రీ గంగ పార్వతి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మార్కాపురం యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి కేదరేశ్వర స్వామిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం ఆలయం లో కోలాట కార్యక్రమం నిర్వహించారు.విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ అల్పాహారం ఏర్పాటు చేశారు తర్లుపాడు ఎస్ ఐ బ్రహ్మనాయుడు వారి సిబ్బంది మహేష్ సింగ్, జనార్దన్ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ శిరసగండ్ల సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ అమంచి పిచ్చయ్య శ్యాస్త్రి, సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్, తంగిరాల వెంకటేశ్వరరెడ్డి, పి అల్లూరయ్య,నూనె కోటిరెడ్డి, చేవుల వెంకటేశ్వర్లు, చేవుల రమేష్,మేకల బాలకాశయ్య కుందురు మల్లారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



కేదారేశ్వరుని సన్నిధి లో కందుల విగ్నేష్ రెడ్డి



శ్రీ గంగా పార్వతి సమేత కేదారేశ్వర స్వామి మూల విరాట్ విగ్రహాలు



కొన్ని సంవత్సరాలుగా పెరుగుతూ ఉన్న పెరుగుడు స్తూపం



ఉసిరి చెట్టు వద్ద కార్తీకదీపాలు వెలిగిస్తున్న మహిళలు



కేదారేశ్వర ఆలయం లో భక్తులకు అల్పాహారం పెడుతున్న దృశ్యం





స్వామి వారికీ భక్తులతో ప్రత్యేక అభిషేకం చేపిస్తున్న అర్చకులు రాము శర్మ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)